# కరెంట్ అఫైర్స్

## జాతీయం

**1.** 2019, ఏప్రిల్ 13 నాటికి జలియన్‌వాలాబాగ్ విషాదానికి వందేళ్లు పూర్తయిన సందర్భంగా ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు విడుదల చేసిన స్మారక తపాలా బిళ్ల, నాణేలు ఏవి?

ఎ) రూ. 5 తపాలా బిళ్ల | బి) రూ. 25 తపాలా బిళ్ల

సి) రూ. 100 నాణెం | డి) రూ. 200 నాణెం

1) ఎ, సి 2) బి, సి 3) ఎ, బి, సి 4) అన్నీ

**2.** ఆర్థికంగా వెనుకబడిన అగ్ర వర్ణాలకు (ఈడబ్ల్యూఎస్) 10 శాతం రిజర్వేషన్ల అమలు కోసం 158 కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థల్లో కొత్తగా ఎన్ని సీట్లను కల్పించేందుకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది?

1) 1.14 లక్షల సీట్లు 2) 1.54 లక్షల సీట్లు

3) 2.15 లక్షల సీట్లు 4) 2.55 లక్షల సీట్లు

**3.** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు చెందిన జీఎస్ఎల్వీ నాలుగోదశ కార్యక్రమానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దీని కింద 2021-24 కాలంలో ఈ శ్రేణికి చెందిన ఎన్ని రాకెట్ ప్రయోగాలను చేపట్టనున్నారు? (దీనికి రూ. 2729.13 కోట్లు ఖర్చవుతాయి.)

1) 3 2) 5 3) 7 4) 10

**4.** ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఏడీబీ) 2018లో భారత్‌కు ఎంత మొత్తం మేర సావరిన్ రుణాలు (చెల్లింపులకు ప్రభుత్వ హామీ ఉండే రుణాలు) సమకూర్చినట్లు వెల్లడించింది? (భారత్‌కు సావరిన్ రుణాలు ఇవ్వడం ప్రారంభించిన తర్వాత ఇంత పెద్ద మొత్తంలో రుణం సమకూర్చడం ఇదే మొదటిసారని ఏడీబీ వెల్లడించింది.)

1) 100 కోట్ల డాలర్లు 2) 200 కోట్ల డాలర్లు

3) 300 కోట్ల డాలర్లు 4) 400 కోట్ల డాలర్లు

**5.** నవజాత శిశువుల కోసం ఏ రాష్ట్రంలోని కింగ్ జార్జ్ మెడికల్ కళాశాల విద్యార్థులు 'ది హ్యూమన్ మిల్క్ బ్యాంక్'ను ప్రారంభించారు?

1) మధ్యప్రదేశ్ 2) మహారాష్ట్ర 3) పశ్చిమ్ బంగా 4) ఉత్తర్ ప్రదేశ్

**6.** జమ్ముకశ్మీర్, పాక్ ఆక్రమిత కశ్మీర్ మధ్య నడుస్తున్న నియంత్రణ రేఖ వాణిజ్యాన్ని ఏ రోజు నుంచి రద్దు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది?

1) 2019 ఏప్రిల్ 13 2) 2019 ఏప్రిల్ 15 3) 2019 ఏప్రిల్ 17 4) 2019 ఏప్రిల్ 19

**జవాబులు:** 1-3; 2-3; 3-2; 4-3; 5-4; 6-4.

## అంతర్జాతీయం

**1.** భూతాపానికి సముద్ర మట్టం పెరిగి ద్వీప దేశాలు తుడిచిపెట్టుకుపోకుండా చర్యలు తీసుకోవాలంటూ ఏ దేశాధ్యక్షుడు డేనీఫార్ సబ్ మెర్సిబుల్ వాహనంలో సాగర గర్భంలోకి వెళ్లి చరిత్రాత్మక పిలుపునిచ్చారు?

1) ఐస్‌లాండ్ 2) సీషెల్స్ 3) క్యూబా 4) సైప్రస్

**2.** ప్రపంచంలోనే తొలిసారిగా రూపొందించిన సాయుధ ఉభయచర డ్రోన్ పడవ 'మెరైన్ లిజర్డ్'ను ఏ దేశం విజయవంతంగా పరీక్షించింది?

1) అమెరికా 2) జపాన్ 3) ఆస్ట్రేలియా 4) చైనా

**3.** ప్రపంచ బ్యాంకు నూతన అధ్యక్షుడిగా ఎవరు బాధ్యతలు చేపట్టారు? (అమెరికాకు చెందిన ఈయన ఐదేళ్ల పదవీకాలం 2019 ఏప్రిల్ 9 నుంచి అమల్లోకి వచ్చింది. ఈయన ప్రపంచ బ్యాంకుకు 13వ అధ్యక్షుడు. 2019 జనవరిలో రాజీనామా చేసిన జిమ్‌యోంగ్ కిమ్ స్థానంలో బాధ్యతలు చేపట్టారు.)

1) క్రిస్టలీనా జార్జియేవా 2) రాబర్ట్ జోలిక్
3) డేవిడ్ మల్‌పాస్ 4) జేమ్స్ డి. ఓల్వెన్‌సన్

**4.** 2019, ఏప్రిల్ 15న అగ్ని ప్రమాదానికి గురైన పారిస్‌లోని ప్రఖ్యాత నోటర్‌డామ్ కేథడ్రల్ చర్చి నిర్మాణం ఎప్పుడు ప్రారంభమైంది? (అప్పటి కింగ్ ఏడో లూయిస్, మూడో పోప్ అలెగ్జాండర్ ఆధ్వర్యంలో చర్చి నిర్మాణం మొదలైంది. 1345 నాటికి చర్చి నిర్మాణం పూర్తయింది. 420 అడుగుల పొడవు, 157 అడుగుల వెడల్పుతో, గోతిక నిర్మాణ శైలిలో, భారీ అద్దాల కిటికీలు, షాండ్లియర్లతో దీన్ని నిర్మించారు.)

1) 1063 2) 1093 3) 1163 4) 1193

**5.** నింగిలోనూ మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలని గళమెత్తిన అమెరికాకు చెందిన మొదటి మహిళా వ్యోమగామి అభ్యర్థి, పైలట్ ఇటీవల మరణించారు. ఆమె ఎవరు? (1961లో వ్యోమగామి పరీక్షలు పాస్ అయిన మొదటి మహిళగా ఈమె రికార్డు సృష్టించారు. కానీ ఈమెకు అంతరిక్షంలోకి వెళ్లే అవకాశం లభించలేదు.)

1) జెర్రీకాబ్ 2) లిరా మెక్‌కీ 3) మైల్స్ ఒబ్రెయిన్ 4) మెక్ క్యాథీ

**6.** బాక్సింగ్ ప్రపంచకప్ - 2019ను ఏ దేశంలో నిర్వహించారు?

1) ఫ్రాన్స్ 2) జర్మనీ 3) భారతదేశం 4) చైనా

**జవాబులు:** 1-2; 2-4; 3-3; 4-3; 5-1; 6-2.

## రాష్ట్రీయం

**1.** చర్మకారులకు 80 శాతం రాయితీతో ఆధునిక సదుపాయాలతో కూడిన 'మొబైల్ కార్గోవ్యాన్'లను పంపిణీ చేసేందుకు ఏ రాష్ట్ర తోళ్ల పరిశ్రమాభివృద్ధి సంస్థ (లిడ్‌క్యాప్) ప్రణాళికలు రూపొందించింది? (చర్మకారుల ఉపాధి అవకాశాలను విస్తృతం చేయడం, ఆదాయాన్ని పెంచడం, ఏ ప్రాంతానికైనా వెళ్లి సేవలు అందించేలా ఈ పథకానికి శ్రీకారం చుట్టారు.)

1) ఆంధ్రప్రదేశ్ 2) తెలంగాణ 3) తమిళనాడు 4) కర్ణాటక

**2.** రాష్ట్రంలోని గురుకుల విద్యార్థుల శారీరక దృఢత్వం, మానసికోల్లాసం కోసం తెలంగాణ ఎస్సీ, ఎస్టీ గురుకుల సొసైటీలు ఏ పేరుతో ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణకు శ్రీకారం చుట్టాయి? (వేసవి సెలవుల్లో సమయం వృథా చేయకుండా క్రీడలపై దృష్టి సారించేందుకు వీటిని రూపొందించారు.)

1) సమ్మర్ సమురాయ్ 2) స్టూడెంట్స్ హల్‌చల్
3) విద్యార్థి నైపుణ్య శిక్షణ 4) వేసవి ఉల్లాసం

**3.** కెనడాలోని అల్బెర్టా రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన ఆంధ్రప్రదేశ్ మూలాలున్న వ్యక్తి? (ఈయన ఈ రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికవ్వడం ఇది వరుసగా రెండోసారి.)

1) ప్రసాద్ పాండా 2) లీలా అహీర్ 3) సుభాష్‌రెడ్డి 4) 1, 2

**4.** టాలీవుడ్‌లో లైంగిక వేధింపుల వ్యవహారంపై అధ్యయనం చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 25 మంది సభ్యులతో ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి ఛైర్మన్‌గా ఎవరు వ్యవహరిస్తారు?

1) తెలంగాణ షీ టీమ్స్ అధికారిణి స్వాతి లక్రా
2) నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ వాసంతి
3) తెలంగాణ రాష్ట్ర ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ రామ్మోహనరావు
4) మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ప్రతినిధి పరుచూరి గోపాలకృష్ణ

**5.** 2018-19లో ఉపాధి హామీ పథకానికి తెలంగాణలో ఎంత మొత్తం ఖర్చు చేశారు? (ఈ పథకం అమల్లోకి వచ్చిన నాటి నుంచి అత్యధికంగా 2018-19లోనే ఖర్చు పెట్టారు. ఉపాధి కూలీలకు 11.7 కోట్ల పని దినాలు, ప్రతి కుటుంబానికి సగటున 46.5 పని దినాలను కల్పించారు. 2,24,366 కుటుంబాలు 100 రోజుల పని దినాలను పొందాయి.)

1) రూ. 3,026.8 కోట్లు 2) రూ. 4,026.8 కోట్లు

3) రూ. 5,026.8 కోట్లు 4) రూ. 6,026.8 కోట్లు

**జవాబులు:** 1-1; 2-1; 3-4; 4-3; 5-1.

## ఇతరాలు

**1.** తీర గస్తీ దళం (కోస్ట్ గార్డ్) కోసం రూపొందించిన ఏ నౌకను 2019, ఏప్రిల్ 15న విశాఖపట్నం నేవల్ డాక్‌యార్డులో ఆర్మీ చీఫ్ బిపిన్ రావత్ జాతికి అంకితమిచ్చారు?

1) వీర 2) విరాట్ 3) విశ్వ 4) విజయ్

**2.** కింది అంశాల్లో సరైనవి ఏవి?

ఎ) ఇంగ్లండ్, వేల్స్‌లలో జరిగే 2019 వన్డే ప్రపంచ కప్‌లో పాల్గొనే 15 మంది సభ్యుల జట్టును 2019, ఏప్రిల్ 15న బీసీసీఐ సెలక్షన్ కమిటీ ప్రకటించింది.

బి) 15 మంది ఆటగాళ్లలో విరాట్ కోహ్లి (కెప్టెన్), రోహిత్ శర్మ (వైస్ కెప్టెన్), శిఖర్ ధావన్, కె.ఎల్. రాహుల్, ఎం.ఎస్. ధోని, దినేష్ కార్తీక్, విజయ్ శంకర్, కేదార్ జాదవ్, హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, యజువేంద్ర చాహల్, మహమ్మద్ షమీ, జస్‌ప్రీత్ బుమ్రా, భువనేశ్వర్ కుమార్ ఉన్నారు.

సి) 2015 ప్రపంచ కప్‌కు భారత జట్టులో ఉన్న 15 మందిలో ఏడుగురు (కోహ్లి, ధోని, రోహిత్, ధావన్, జడేజా, షమి, భువనేశ్వర్) 2019 ప్రపంచ కప్‌కూ అవకాశం దక్కించుకున్నారు. 2011 ప్రపంచ కప్ గెలిచిన జట్టులో ఇప్పటి ఆటగాళ్లు ధోని, కోహ్లి మాత్రమే ఉన్నారు. దానికి ముందు 2007 టోర్నీలో ఆడిన ధోనీ, దినేష్ కార్తీక్ ఇప్పటికీ జట్టులో ఉన్నారు.

డి) ధోని వరుసగా నాలుగో ప్రపంచ కప్, విరాట్ కోహ్లి మూడో ప్రపంచ కప్ ఆడనున్నారు.

1) ఎ 2) ఎ, బి 3) ఎ, బి, సి 4) అన్నీ

**3.** ప్రభుత్వ రంగ సంస్థ కెనరా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈవోగా ఎవరు నియమితులయ్యారు?

1) కేపీ అజిత్‌సింగ్ 2) ఆర్‌ఏ శంకరనారాయణన్

3) ఎల్‌జీ రోహిత్ కుమార్ 4) జీడీ వీరేంద్ర పాండ్య

**4.** భారత సంతతికి చెందిన ఏ అమెరికన్ విద్యార్థి నేతృత్వంలోని బృందం రూపొందించిన క్యూబ్‌శాట్ (కాస్మిక్ కిరణాలను గుర్తించేందుకు ఉద్దేశించిన చిన్న ఉపగ్రహం)ను అంతరిక్షంలోకి పంపించేందుకు అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా) ఎంపిక చేసింది? (అమెరికాలో పీహెచ్‌డీ అందుకున్న తొలి ఆఫ్రికన్ అమెరికన్ భౌతిక శాస్త్రవేత్త ఎడ్వర్డ్ ఏ బౌచెట్ పేరు మీదుగా ఈ క్యూబ్‌శాట్‌కు బీఎల్‌ఏఎస్‌టీ - బ్లాస్ట్ అని పేరు పెట్టారు.)

1) నీరజ్ గార్గ్ 2) అతుల్ మోహిత్

3) కేశవ్ రాఘవన్ 4) అంజుసింగ్

**జవాబులు:** 1-1; 2-4; 3-2; 4-3

**రచయిత: సీహెచ్. కృష్ణప్రసాద్**